# బీఎస్పీని వీడి..బీఆర్ఎస్‌లో చేరుతాం

- ఈ నెల 11న వెయ్యి మందితో బీఆర్ఎస్‌లో చేరుతాం
- బీఎస్పీ నాయకులు

కాగజ్‌నగర్, అక్టోబర్ 8: రాష్ట్ర సర్కారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి బీఆర్ఎస్‌లో చేరనున్నట్లు కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన పలువురు బీఎస్పీ నాయకులు తెలిపారు. ఆదివారం కాగజ్‌నగర్ పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని స్పష్టం చేశారు. బీఎస్పీకి రాజీనామా చేసి ఈ నెల 11న వెయ్యి మంది కార్యకర్తలతో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతామని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే కోనప్ప నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులను చూసి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మెడలో ఉన్న బీఎస్పీ పార్టీ కండువాలు తీసివేశారు. ఈ కార్యక్రమంలో ఫైసల్, సులేమాన్, షబ్బీర్, రహేమత్, రఫీ, ఆయూబ్, శ్రీనివాస్, షాకీర్, బిలాల్, శంకర్‌రావు, శ్యామ్‌రావు, తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- కుమ్రం భీం ఆసిఫాబాద్ జడ్పీ చైర్ పర్సన్ కోవ లక్ష్మి



సీసీ రోడ్డుకు భూమి పూజ చేస్తున్న జడ్పీ చైర్ పర్సన్ కోవ లక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, అక్టోబర్ 8: బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని జిల్లా కేంద్రం, నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో దశల వారీగా అభివృద్ధి పనులు చేస్తున్నామని కుమ్రం భీం ఆసిఫాబాద్ జడ్పీ చైర్ పర్సన్ కోవ లక్ష్మి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని టీఆర్ నగర్‌లోని శ్రీ పంచముఖ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభు త్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. హనుమాన్ ఆలయంలో ప్రణాళికాబద్ధంగా అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆలయ ప్రహరీ నిర్మాణానికి రూ. 5లక్షలు, ఆలయ అభివృద్ధికి రూ.5లక్షలు నిధులు మంజూరైనట్లు తెలిపారు. అనంతరం టీఆర్‌నగర్‌లో రూ.10లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**పండుగలకు ప్రాధాన్యం..**

రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని పండుగలకు ప్రాధాన్యమిస్తున్నదని జడ్పీ చైర్ పర్సన్ కోవ లక్ష్మి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బజార్‌వాడిలో రాష్ట్ర ప్రభుత్వం ఆడబిడ్డలకు దసరా పండుగను పురస్కరించుకుని అందించే కానుక బతుకమ్మ చీరెలను బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, జడ్పీటీసీ అరిగెల నాగేశ్వరరావుతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో సైతం బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిగెల మల్లికార్జున్, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

- సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప
- అభివృద్ధి పనులు ప్రారంభం



కొండపల్లిలో వంతెన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే కోనప్ప

పెంచికల్ పేట్, అక్టోబర్ 8 : గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. ఆదివారం మండలంలోని కొండపల్లి గ్రామంలో గొల్ల వాగుపై రూ.2 కోట్లతో వంతెన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తూ దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న బీఆర్ఎస్‌తోనే ప్రగతి సాధ్యమని తెలిపారు. అనంతరం చెడువాయి గ్రామంలో పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన యువకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు జాజుమొగ్గ శ్రీనివాస్, ఉపాస సంజీవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దరి తిరుపతి నాయకులు శ్రీనివాస్, ఎస్కే బాబు తదితరులు పాల్గొన్నారు.

**రూ.3.5 కోట్లతో బీటీ రోడ్డు పనులు ప్రారంభం**

కౌటాల, అక్టోబర్ 8 : రూ.3.5 కోట్ల నిధులతో కౌటాల మండల కేంద్రం నుంచి టేకంగూడ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి ఆదివారం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఎంపీపీ బసర్కార్ విశ్వనాథ్‌తో కలిసి భూమి పూజ చేశారు. మండల కేంద్రానికి సమీపంలో ఉన్న టేకం గూడ ప్రజలకు ఈ బీటీ రోడ్డు నిర్మాణం ద్వారా రవాణా సౌకర్యం మెరుగుపడనుందన్నారు. ఆయన వెంట డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కుంరం మాంతయ్య, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

**గృహలక్ష్మి మంజూరు ఉత్తర్వుల పత్రాలు అందజేత**


మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఇల్లు లేని నిరుపేదల కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన గృహలక్ష్మి పథకంలో భాగంగా మొదటి విడుత లబ్ధిదారులకు ఉత్తర్వుల పత్రాలను ఆదివారం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గృహలక్ష్మి పథకం నిరంతరంగా కొనసాగుతున్నదని, సొంత స్థలం ఉండి ఇల్లు కట్టుకునే నిరు పేదలందరికీ కేసీఆర్ సర్కారు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విశ్వనాథ్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కుమ్రం మాంతయ్య, సర్పంచ్ మౌనిశ్, ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



గృహలక్ష్మి లబ్ధిదారులకు ఉత్తర్వుల కాపీని అందించిన ఎమ్మెల్యే కోనప్ప

# ప్రజల సౌకర్యార్థమే కమ్యూనిటీ హాళ్లు

- మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు



ఎమ్మెల్యే దివాకర్‌రావును సన్మానిస్తున్న మహిళలు

మంచిర్యాలటౌన్, అక్టోబర్ 8: మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాళ్లు ప్రజల అవసరాలను తీరుస్తాయని ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు. ఆదివారం మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదోవార్డు పాత మంచిర్యాలలో రూ. 70 లక్షల సీడీఎఫ్ నిధులతో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్యతో కలిసి ప్రారంభించారు. అనంతరం తొమ్మిదోవార్డు అండాళమ్మకాలనీలో రూ. 70 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో నిర్మించే కమ్యూనిటీ హాలు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దివాకర్‌రావు మాట్లాడుతూ మధ్యతరగతి, దిగువ తరగతి కుటుంబాల్లో ఏదైనా కార్యక్రమం జరిగినప్పుడు సమీపంలో ఉండే ఈ కమ్యూనిటీ హాళ్లు ఎంతగానో ఉపయోగపడుతాయని, ఫంక్షన్లతో పాటు సభలు, సమావేశాలకు కూడా ఈ హాళ్లు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. సాధారణ కుటుంబాల్లో ఏదైనా ఫంక్షన్లు జరిగితే ప్రైవేట్ ఫంక్షన్ హాళ్లకు వేలాది రూపాయలను కిరాయిలుగా చెల్లిస్తామని, దీంతో వారిపై పెద్ద ఎత్తున ఆర్థిక భారం పడుతుందన్నారు. ఇక నుంచి ప్రభుత్వం నిర్మించిన కమ్యూనిటీ హాళ్లలో ఫంక్షన్లను చేసుకుంటే తక్కువ ఖర్చుతో బయటపడుతారని అన్నారు. రాబోయే రోజుల్లో మరింతగా అభివృద్ధి చేస్తామని, పెద్ద సంఖ్యలో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని, ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మూడోసారి సీఎం కుర్చీలో కూర్చోబెట్టాలని, ఇందుకోసం కారు గుర్తుకు అందరూ ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, కౌన్సిలర్లు బొలిశెట్టి సునీత, గాదెసత్యం, మాజీ కౌన్సిలర్ బొలిశెట్టి కిషన్, ఎర్రం తిరుపతి, బీఆర్ఎస్ నాయకులు తూమలు వెంకటరామయ్య, దుర్గం రాజేశ్, వడ్నాల రవీందర్, వేముల గురువయ్య, కార్ల తిరుపతి, పెంట ప్రదీప్, శెట్టి శ్రీనివాస్, రమేశ్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలే నా బలం, బలగం..

- భారీ మెజార్టీతో మూడోసారి గెలిపించాలి...
- ఎన్నికలప్పుడు డబ్బు సంచులతో వచ్చే వారిని నమ్మరు
- బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



కాసిపేట : పెద్దనపల్లిలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యకు మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

కాసిపేట, అక్టోబర్ 8 : పేద రైతు బిడ్డగా ప్రతి పేద, మధ్య తరగతి ప్రజల కష్టాలు తెలుసని, మీ వెంటే, మీకు అందుబాటులో ఉంటున్నానని, ప్రజలే నా బలం, బలగమని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య స్పష్టం చేశారు. ఆదివారం కాసిపేట మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల్లో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ముందుగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యకు గ్రామస్తులు, నాయకులు, ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. పెద్దనపల్లిలో ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి రూ.10 లక్షలతో సీసీ రోడ్డు, మామిడిగూడెంలో ఎస్‌డీఎఫ్, డీఎంఎఫ్‌టీ నిధుల నుంచి రోడ్డు, కాసిపేట, సండ్రల్‌పాడ్‌లో డీఎంఎఫ్‌టీ, ఎస్‌డీఎఫ్ నిధులు రూ.24 లక్షలతో సీసీ రోడ్డు, ముత్యంపల్లిలో రూ.18 లక్షలతో మహిళా సమాఖ్య భవనం, కోమటిచేనులో రూ.15 సీసీ రోడ్లు, పల్లంగూడ, తంగళ్లపల్లి, కోనూర్, లంబాడీతండా(డీ)లో పలు అభివృద్ధి పనులు, తాటిగూడలో నూతన గ్రామ పంచాయతీ నిర్మాణానికి, మల్కేపల్లిలో రూ.18 లక్షలతో ఐకేపీ భవనం, సీసీ రోడ్డు, మెటల్ రోడ్డు నిర్మాణానికి, సోనాపూర్‌లో సీసీ రోడ్డు, వెంకటాపూర్‌లో సీసీ రోడ్డు, షెడ్ నిర్మాణాలకు భూమి పూజ చేశారు. దేవాపూర్‌లో సీసీ రోడ్లు రూ.39 లక్షలతో, మహిళా సమాఖ్య భవనం రూ.18 లక్షలతో, మద్దిమాడలో మహిళా సమాఖ్య భవనం నిర్మాణ పనులు, కొండాపూర్‌లో సీసీ రోడ్లు, ఐకేపీ భవనం నిర్మాణ పనులను ప్రారంభించారు. దీంతో పాటు క్రీడాకారులకు క్రీడా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మాత్రమే డబ్బుల సంచులతో వచ్చే వారిని ప్రజలు నమ్మరని, లక్షల కోట్ల వ్యాపారం చేసే వారు నాపై పోటీకి మరో సారి వస్తున్నారని తెలిపారు. ప్రజలతో కలిసి ఉండే నన్ను మూడో సారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇప్పటి వరకు అన్ని గ్రామాలను అభివృద్ధి చేశామని, మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న బీఆర్ఎస్ సర్కారును మళ్లీ గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, ఎంపీపీ రొడ్డ లక్ష్మి, వైస్ ఎంపీపీ పూస్కూరి విక్రంరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి, రైతు బంధు సమితి నాయకుడు దుర్గం పోశం, ఎంపీటీసీ కొండబత్తుల రాంచందర్, సర్పంచ్‌లు ఆడె బాదు, మడావి తిరుమల అనంతరావు, రాంటెంకి శ్రీనివాస్, వేముల కృష్ణ, సంపత్ నాయక్, స్వప్న, తిరుపతి, లక్ష్మి, ఓసీపీ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు తిరుపతిరెడ్డి, ఉప సర్పంచ్‌లు బోయిని తిరుపతి, పిట్టల సుమన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంజులారెడ్డి, మాజీ జడ్పీటీసీ రౌత్ సత్తయ్య, మడావి అనంతరావు, బీఆర్ఎస్ కార్యదర్శి మోటూరి వేణు, గ్రామ అధ్యక్షుడు అగ్గి సత్తయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంటెంకి వాసుదేవ్, చింతల భీమయ్య, లంక లక్ష్మణ్, నస్పూరి నర్సింగ్, సురేందర్, జాడి రాంచందర్, ఆయా పంచాయతీల సర్పంచ్‌లు, నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

**బట్వాన్‌పల్లిలో వంతెన నిర్మాణ పనులు ప్రారంభం**

బెల్లంపల్లిరూరల్, అక్టోబర్ 8: మండలంలోని బట్వాన్‌పల్లిలో రూ.20 లక్షలతో చేపట్టిన వంతెన నిర్మాణ పనులు, రూ.10 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే చిన్నయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని 20 మంది ఇతర పార్టీలకు చెందిన యువకులు ఎమ్మెల్యే చిన్నయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిపోయారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ, ఎంపీపీ గొమాస శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సింగం గణేశ్‌గౌడ్, సర్పంచ్ రాంటెంకి నిర్మల, మండల కో ఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, బీఆర్ఎస్ నాయకులు సింగతి పెద్దన్న, కొమ్మెర లక్ష్మణ్,రామగోని అశోక్‌గౌడ్, పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.